# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 96 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 4 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–బెంగళూరు–చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు




## లేబర్ కోడ్‌లపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళన

### కేంద్రం 2 లక్షల కోట్ల బకాయిలు చెల్లించాలని టీఎంసీ ధర్నా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం)**

కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా బుధవారం పార్లమెంట్ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో నిరసనకు దిగారు. పార్లమెంట్ మకర ద్వార్ ఎదుట జరిగిన నిరసనలో కాంగ్రెస్ ఎంపీలతో పాటు డీఎంకే, టీఎంసీ, వామపక్ష పార్టీలు, ఇతర పార్టీల ఎంపీలు ప్లకార్డులు, పోస్టర్లను చేతబట్టి నినాదాలు చేశారు. కాగా, పొగాకు, సిగరెట్లు, పాన్ మసాలా తదితర ఉత్పత్తులపై అధిక ఎక్సైజ్ సుంకం విధించే చట్టాన్ని బుధవారం పార్లమెంట్ ఆమోదించింది. ఈ ఉత్పత్తులపై ఉన్న కాంపన్సేషన్ సెస్ గడువు ముగుస్తున్న క్రమంలో కేంద్రం సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు, 2025ను దిగువ సభలో ప్రవేశపెట్టి, మూజువాణి ద్వారా ఆమోదించారు.

**రాజ్‌భవన్‌ల పేరు మార్పుపై వాడీవేడిగా చర్చ**

దేశంలోని అన్ని రాజ్‌భవన్‌ల పేర్లను లోక్ భవన్‌లుగా మారుస్తూ నవంబర్ 25న హోం శాఖ ఆదేశాలు జారీ చేయడం పట్ల రాజ్యసభలో బుధవారం వాడీవేడిగా చర్చ జరిగింది. జీరో అవర్‌లో ఏఐటీసీ సభ్యురాలు డోలాసేన్ ఈ విషయాన్ని లేవనెత్తుతూ ఈ పేరు మార్పు గురించి అటు పార్లమెంట్, అసెంబ్లీలకు గానీ, మంత్రివర్గానికి కానీ తెలియదని అన్నారు. దీనిపై కనీసం చర్చ కూడా జరపలేదని అన్నారు. కాగా, దీనిపై చర్చ జరుగుతుండగానే ఆమె ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం, ఇతర అంశాల గురించి ప్రస్తావించగా, సభా నాయకుడు జేపీ నడ్డా దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి ఏకీభవించిన రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ నిర్దేశిత అంశం కాకుండాఏ ఇతర అంశాలూ రికార్డులకెక్కవని స్పష్టం చేశారు.

**2 లక్షల కోట్ల బకాయిలు చెల్లించండి**

పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులను తక్షణమే విడుదల చేయాలని టీఎంసీ ఎంపీలు డిమాండ్ చేశారు.

### కార్మికుల చితిపై పేలాలు

# ఏరుకుంటుంది ఎవరు..?

### "ఉసురు" తీసి "చితికి" పంపడంలో తిలా పాపం తలా పిడికెడు

**పటాన్‌చెరు, డిసెంబర్ 3(నమస్తే ఉదయం)**

యంత్రాల నడుమ రేయింబవళ్లు చెమటోడ్చి, రెక్కలు ముక్కలు చేసుకుంటూ తనతో పాటు కుటుంబం కోసం నిరంతరం శ్రమించి, తన సంపాదనను వెనుక వేయలేకపోయినా యజమానికి మాత్రం కాసులు కూడబెడుతూ చిక్కి శల్యమైన జీవితం గడుపుతున్నవాడెవడైనా ఉన్నాడు అంటే అతడే కార్మికుడు. ఈ మాట అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా రసాయన, ఇనుము పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంటుంది. వారి పని విధానం, వేతనం, భద్రత, రక్షణ, సదుపాయాలు, సౌకర్యాలు ఒక్కో పరిశ్రమలో ఒక్కో రకంగా ఉంటాయి. కార్మిక చట్టాలు ఎన్నో ఉన్నా%ౌ% అవి ఎంతవరకూ అమలవుతున్నాయో ఖచ్చితంగా చెప్పడం కష్టం. ఆ చట్టాలను అమలు చేయాల్సిన వారే సరిగా చట్టాల గురించి చెప్పలేని పరిస్థితి. ఇంకా గట్టిగా చెప్పాలంటే%ౌ% చాలామంది అధికారులు ఆ చట్టాలనే మరచిపోయారని కొన్ని కొన్ని సందర్భాలను బట్టి అనిపిస్తుంది.

ఇటీవల తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లోని సిగాచి రసాయన పరిశ్రమ లో ఘోర ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలుడులో 54 మంది కార్మికులు మృతి చెందారు. ఈ ఘటన కేవలం ఒకటే కాదు ఇది ఒక ఉదాహరణ. ఇలాంటివి ఎన్నో ప్రమాదాలు తరచుగా జరుగుతూనేఉన్నా, దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో కార్మిక భద్రత ఎంత నిర్లక్ష్యంగా ఉందో మరోసారి ఈ దుర్ఘటన బయటపెట్టింది. ఈ ప్రమాదం జరిగిన కంపెనీకి గతంలోనే అనేకసార్లు నోటీసులు జారీ అయ్యాయి. అగ్నిమాపక వ్యవస్థ లేదు, అత్యవసర మార్గాలు మూసేశారు, రసాయన భద్రతా నియమాలు పాటించలేదు ఇలాంటి లోపాలు గుర్తించినా ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఫలితంగా 54 కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

ఇలాంటి ప్రమాదాలు కొత్తేమీ కాదు. 2020లో ఢిల్లీలోని ఓ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో 40 మంది మృతి, 2021లో మహారాష్ట్రలో రసాయన పరిశ్రమ పేలుడులో 18 మంది మృతి, 2023లో గుజరాత్‌లో బాయిలర్ పేలుడులో 12 మంది మృతి. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలా పెద్దది. ప్రతి ప్రమాదం తర్వాత "చట్టాలను కఠినంగా అమలు చేస్తాం", "సేఫ్టీ ఆడిట్‌లు బలోపేతం చేస్తాం" అని ప్రకటనలు వస్తాయి తప్ప చట్టాలు అమలుకు నోచుకోవు. యథాలాపంగా కొన్ని రోజులు గడిచాక అంతా మర్చిపోతారు. కారణం సుస్పష్టం యజమానులు లాభాల కోసం భద్రతను తాకట్టు పెడతారు. అధికారులు"సౌలభ్యం" పేరుతో కళ్లు మూసుకుంటారు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు భయంతో మౌనంగా ఉంటారు. ఫలితంగా కార్మికుడి ప్రాణం అతి చౌకగా మారిపోయింది.

కార్మిక చట్టాలు అన్నీ కాగితంపైనే ఉన్నాయి. ఫ్యాక్టరీస్ యాక్ట్, ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ కోడ్ వంటివి ఉన్నా అవి అమలు కావడం లేదు. సేఫ్టీ ఆడిట్‌లు లాంఛనం మాత్రమే. ట్రేడ్ యూనియన్లు ఎప్పుడో బలహీనపడ్డాయి. కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య భారీగా పెరిగింది. కారణంగా కార్మికులకు ఎలాంటి రక్షణ లేదు.




**తిలా పాపం తలా పిడికెడు**

ప్రమాదాల్లో కార్మికులు మరణిస్తున్న విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం, అధికారుల చేతివాటం, రాజకీయ నాయకుల దళారీ వ్యవస్థ ఒకటై మృతి చెందిన వారి విషయంలోప బేరసారాలు నడిపి స్వలాభాపేక్ష చూసుకోవడం నిజంగా అమానవీయం.

లాభాపేక్ష యాజమాన్యాన్ని, లంచగొండితనం అధికారులను, రాజకీయ నాయకులను అడ్డుకోవడం కార్మికుల చావులో కూడా కాసులు వెతికే దుస్థితికి నిదర్శనం.

**మీడియా పాత్ర**

ఓవైపు ప్రమాదం జరిగి ప్రాణాలు పోతుంటే, మరోవైపు బాధితులకు అండగా నిలిచి మృతుల కుటుంబాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన మీడియా తన పాత్ర పక్కన పెట్టి మరీ యాజమాన్యాలతో చేతులు కలిపి మృతి చెందిన కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం లో వాటాలు కోరుకుంటూ ఆ పాపంలో భాగస్వామి అవుతోంది.

ఈ పరిస్థితి మారాలంటే కేవలం చట్టాలు సవరణలు చేస్తే చాలదు. మనస్సు మారాలి. యజమానుల్లో బాధ్యత, అధికారుల్లో నిజాయితీ, రాజకీయ నాయకుల్లో ధైర్యం రావాలి.

కార్మికుల "చితి"పై పేలాలు ఏరుకునేది ఎవరు? అంటే మనమే.. మన నిర్లక్ష్యమే మన అవినీతే.. మన మౌనమే.ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోతే మనం మేల్కొంటాం? ఎప్పుడు ఇలాంటివి మానుకుంటాం ?

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

- ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం
- హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు

### సమగ్రంగా

# భూ భారతి

### భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం)**



భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు.

# నేటి పాఠశాల విద్యార్థులే రేపటి వ్యవసాయ శాస్త్రవేత్తలు




వ్యవసాయ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



ప్రదర్శనలను తిలకిస్తున్న శాస్త్రవేత్తలు

## జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్. అల్డాస్ జానయ్య

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి, వ్యవసాయ శాఖ మంత్రి భారతరత్న డా. రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డా. అల్డాస్ జానయ్యగారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయంలోని వివిధ కోణాలను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వ్యవసాయం యొక్క ఔచిత్యాన్ని తెలియచేయటం ద్వారా విద్యార్థులను వ్యవసాయ రంగం వైపు ఆకర్షించడం మరియు పాఠశాల విద్య తర్వాత వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వృత్తిని ఎంచుకోవడం తద్వారా భారతదేశ అభివృద్ధిలో వ్యవసాయరంగం యొక్క ప్రాముఖ్యతను ఇనుమడింపచేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల పాఠ్యాంశాలలో ప్రస్తు తం ఉన్న జీవశాస్త్రం తో పాటు వ్యవసాయం మరియు ఆహార శాస్త్రాలకు సంబంధించిన ఒక సబ్జెక్టుగా ఉండాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పా టు చేసిన వివిధ విభాగాలకు సంబంధించిన స్టాళ్లను పరిశీ లించడం జరిగింది. దానిలో భాగంగా సేద్య విభాగంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్, వ్యవసాయ పనిముట్లు, బిందు సేద్యం, కీటక శాస్త్ర విభాగంలో ఏర్పాటు చేసిన పట్టుపురు గుల పెంపకం, తేనెటీగల పెంపకం, వివిధ పంటలు ఆశించే చీడపీడలు సకశేరుక చీడపీడలు వాటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల పైన, బ్లాక్ సోల్జర్ ఫ్లై పైన, వ్యవసాయ విస్తరణ విభాగంలో వ్యవసాయ టూరిజం, వ్యవసాయ వర్సిటీ విస్తరణ విభాగాలపైన, వ్యవసాయ ఆర్థికశాస్త్రంలో వ్యవసాయ మార్కెటింగ్ ఇంటలిజెన్స్, అంచనా ధరలు మరియు సాగు ఖర్చుల పైన, జన్యుశాస్త్ర విభాగంలో వివిధ పంటలలో విడు దలైన నాణ్యమైన విత్తనాలు, టిష్యూ కల్చర్, స్పీడ్ బ్రీడింగ్ ఛాంబర్, డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ మరియు మైక్రో ప్రోపగేషన్ పైన, ప్లాంట్ పాథాలజీ విభాగంలో సమగ్ర తెగుళ్ల యజమాన్యం, జీవనియంత్రకాలు, వివిధ పంటలను ఆశిం చిన తెగుళ్ల నమూనాలు, మృత్తికాశాస్త్ర విభాగంలో వివిధ పం టల్లో పోషకల లోపాలు, వ్యవసాయంలో జీవన ఎరువుల ప్రా ముఖ్యత, సేంద్రియ ఎరువులు, మైక్రోబయాలజీ విభాగంలో జీవన ఇంధనాలపైన, విత్తన సాంకేతికత విభాగంలో విత్తనా లను నిలువ చేసే సంచులు, విత్తన నాణ్యతను మెరుగుపరిచే పద్ధతులు, ఇతర మొలక పరీక్ష పద్ధతులు, విత్తన ప్రాసెసింగ్ పైన, వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో పంటలలో వాడ దగిన యంత్ర పరికరాలు, దీనబంధు బయోగ్యాస్ ప్లాంట్, కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ వారి చిరుధాన్యాల ప్రాసెసింగ్ మరియు ఇంక్యూబేషన్ సెంటర్ పైన, ఉద్యాన విభాగంలో పెరటి తోటల పెంపకం, హైడ్రోపోనిక్స్, మిద్దె తోటల పెంప కం, వ్యవసాయ అనుభవ అభ్యాస కార్యక్రమంలో పుట్టగొ డుగుల పెంపకం జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం మరియు భూసార పరీక్ష కేంద్రం పైన ఏర్పాటుచేసిన నమూనాలను పరి శీలించి అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డా. విద్యాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఝాన్సీ రాణి, పిజి డీన్ డా. ఈశ్వరి, వ్యవసాయ కళాశాల అసోసి యేట్ డీన్ డా. గోవర్ధన్, వివిధ విభాగాల అధిపతులు, ప్రభుత్వ పాఠశాల, శివరాంపల్లి %ఉ% రాజేంద్రనగర్, ఆదర్శ విద్యాలయ హై స్కూల్, భానోదయ హై స్కూల్, ఏషియా గ్రామర్ స్కూల్, రవి బ్రిలియంట్ స్కూల్, శ్రీ గాయత్రి హై స్కూల్, సిల్వర్ డేల్ ది స్కూల్, విశ్వశాంతి గ్రామర్ స్కూల్, భవాని మోడల్ హై స్కూల్, జాస్మిన్ హై స్కూల్, లిటిల్ ఏంజెల్ హై స్కూల్, శ్రీ గౌతమ్ హై స్కూల్, వెస్ట్ సైడ్ గ్రామర్ స్కూల్, టిని స్కాలర్ హై స్కూల్, కృషి హై స్కూల్, భారతీయ విద్యా భవన్, హ్యాపీ స్కాలర్స్, విద్యా భారతి, ఆరిజిన్ స్కూల్, స్ప్రింగ్ డేల్స్, ఆరాధన ది స్కూల్, ఎండి మెమోరియల్ హైస్కూల్, న్యూ బ్రిలియంట్ హై స్కూల్ నుండి విచ్చేసిన విద్యార్థులు వ్యవసాయ వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





నిరసనలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు

## ట్రెజరీ ద్వారా వేతనాలు వద్దు అంటు నిరసన

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించే ప్రతిపాధన చెయ్యొద్దంటు వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర టైం స్కేల్, ఔట్ సోర్సింగ్ తదితర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. నిరసన కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ జె కమలాకర్, డాక్టర్ సల్లా సౌజన్య, ఎం. రాజు, ఎస్ జయరాం, జి.పరమేశ్, సంజీవ రెడ్డి, సులోచన, శ్రీనివాస్, సునీత, ప్రవీణ, జమీర్, క్రాంతి, నర్సింహ్మా, ప్రశాంత్, పెంటన్న తదితరులు పాల్గొన్నారు.





**మైలార్దేవుపల్లి డివిజన్ లోని పలు యువజన సంఘాల సభ్యులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రేటర్ నుంచి వచ్చిన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. యు వత క్రీడలలో రాణించాలన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని సూచించారు. ప్రతి రోజు యు వతీ యువకులు వ్యాయమం, యోగా, వాకింగ్ లు చేయాలని సూచించారు.**

**- బుద్వేల్, నమస్తే ఉదయం**

## హిందు దేవతలను అవమానించే విదంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

### బీజేపీ నాయకుల డిమాండ్

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : హిందు సమాజాన్ని, హిందు దేవతలను అవమానించే విదంగా అనుచిత వాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ గోల్కొండ జిల్లా ఇంచార్జి వై.శ్రీదర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి లు డిమాండ్ చేశారు. బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఆరాంఘర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి






ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు హిందు సమాజాన్ని అనుమానించే చర్యలను ఎట్టి పరిస్థితులలోను సహించబోమని తెలిపారు. ఆవసర మైతే తీవ్ర ఉద్యమాలు చేపట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. హిందు సమాజ గౌరవం, హిం దు దేవతలను, దర్శ రక్షణ. రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. నిరసన కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుదాకర్, చేవెళ్ల పార్లమెంటు ఎస్సీ సెల్ ఇంచార్జి జోగి రవి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్, మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి , నాయకులు రాచూరి రాజశేఖర్, సరితారెడ్డి, సూరెడ్డి వినయ్ రెడ్డి, పసుపుల సందీప్ ముదిరాజ్, సులిగె వెంకటేశ్, జి పాండు యాదవ్. ఎస్ రాహుల్ రెడ్డి , ఇ.వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

## తాగునీరు, సీవరేజ్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి: ఎండి అశోక్ రెడ్డి




జలమండలి ఉన్నతాధికారులతో జూమ్ మీటింగ్ లో ఎండి అశోక్ రెడ్డి

ఖైరతాబాద్, డిసెంబర్ 3(నమస్తే ఉదయం) నగరంలో ఎలాంటి తాగునీరు, సీవరేజ్ ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఉన్నతాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. నెలవారీ నిర్వహించే ఈ మీటింగ్ లో పలు కీలక సూచనలు, ఆదేశాలిచ్చారు.నగరంలోని అన్ని ప్రధాన రహదారులపై ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు, సివరేజీ ఓవర్ ఫ్లోలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని ముఖ్య ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ మూతలు పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్) ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఎయిర్ టెక్ యంత్రాలు, సిల్ట్ కార్ట్ వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.ఎంసీసీ పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కలుషితనీరు సమస్యలను పరిష్కరించ డానికి ప్రాముఖ్యతనివ్వాలి సూచించారు. పగటి పూట ప్రధాన రహదారుల్లో ఏదైనా సమస్యలు పరిష్కరానికి చేపట్టే మరమ్మతులతో ట్రాఫిక్ ఆటంకం కాకుండా.. రాత్రిపూట పనులను చేపట్టాలని సూచించారు.

## విద్యావంతులైన ప్రతి ఒక్కరు ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి:వెంకటేష్ గౌడ్.



నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన దమ్మాయిగూడ ప్రధమ సర్పంచ్ రామారం వెంకటేష్ గౌడ్ దంపతులు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (దమ్మాయిగూడ మున్సిపల్) డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని విద్యావంతులైన ప్రతి ఒక్కరు నిరుద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని దమ్మాయిగూడ ప్రధమ గ్రామ సర్పంచ్ రామారావు వెంకటేష్ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సి పాలిటీ పరిధిలో భవాని గద్వాల్ సారీ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దమ్మాయిగూడ ప్రథమ సర్పంచ్ రామారావు వెంకటేష్ గౌడ్ రాజే శ్వరి దంపతులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి నూతన వస్త్రాలయాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి ఒక్కరు నిరు ద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన వస్త్రాలయ నిర్వాహకులు క్యామ ప్రణీత్ కుమార్, డాక్టర్ స్వాతి, క్యామ శ్రీధర్, కోట నరసింహులు, ప్రసాద్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు



జవహర్ నగర్ లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): దివ్యాంగులకు చేతి కర్రలు దుప్పట్లు అందించిన శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ రెడ్డి, శేఖర చారి హాజరై దివ్యాంగులకు చేతి కర్రెలు, దుప్పట్లను అందించి వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ మనసు కాదుని అన్నారు. అంగవైకల్యంతో బాధపడకుండా ఆత్మ విశ్వాసంతో బ్రతకాలని సూచించారు. దివ్యాంగులు నేడు అన్ని రంగాలలో సత్తా చాటుతున్నారని వారిని అభినందించారు. దివ్యాంగులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, పిఓడబ్ల్యూ విముక్తి కన్వీనర్ పెర్క సునీత, తెలంగాణ ఐక్యవేదిక వ్యవస్థాపకులు మబ్బు బాలు, జవహర్ నగర్ దివ్యాంగుల నాయకులు పెద్ద మేతరి రాము, డప్పు శీను, రమేష్,సమ్మయ్య, గణేష్ సోను, శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ స్వాములు వెంకట్ రెడ్డి, మహేష్ చారి, మాధవ రెడ్డి స్థానికులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి విషయంలో ఆందోళన అవసరం లేదు

### వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : తెలంగాణలో విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి విషయంలో ఎటువంటి ఆందోళన అవసరం లేద ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్డాస్ జానయ్య స్పష్టం చేశారు. బుధవారం కొన్ని పత్రి కలలో వచ్చిన వార్తలను చూసి ఎటువంటి అపో హలు. అనుమానాలకు లోను కావద్దన్నారు. జీతా ల చెల్లింపులో పారదర్శకత, జవాబుదారీ తనం పెం పొందించడానికి, సమాచారం కోసమే ఆధార్, పాన్ కార్డుల వివరాలను రాష్ట్ర ఆర్థికశాఖ సేకరిస్తున్న దన్నారు.

# పోస్టల్ బ్యాలట్ పత్రాల పంపిణి సక్రమంగా జరగాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోస్టల్ బ్యాలట్ పత్రాలను సర్వీస్ ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు సరిగ్గా పంపిణి జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ మీద బుధవారం... అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జడ్పీ సీఈఓ, డిపిఓ, అన్ని మండలాల ఎంపీడీఓ లు, తహసీల్దార్ లతో, ఎంపీవో లతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారు. ముందుగా పోస్టల్ బ్యాలట్ పంపిణి, నిర్వహణ తదితర అన్ని ప్రక్రియలకు సంబందించి...మాస్టర్ ట్రైనర్ రామరాజు పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా అధికారులకు క్షుణ్ణం గా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు

మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 9 వ తేదీన ఎంపిడిఓ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రంకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారి.. గెజిటెడ్ అధికారిగా ఫారం 17 లో సంతకం చెయ్యడానికి అందుబాటులో ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి దానికి సంబంధించిన వివరాలు నమోదు చేస్తారన్నారు. ఎవరికి అయితే పోస్టల్ బ్యాలట్ ఇస్తున్నామో వారి వివరాలు ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.

ఓటరు సహాయక కేంద్రం లో ఓటింగ్ గోప్యతకు భంగం కలగకుండా ఓటింగ్ కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. సర్వీస్ ఓటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా తయారు అయిన తర్వాత 24 గంటల్లోపు పోస్ట్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారి పంపాలన్నారు. వివరాలను రికార్డు చేయాలి అని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ తిరిగి ఎంపీడీవో కార్యాలయంకు చేరినపుడు సంబంధిత ఎన్నికల అధికారి చేరిన సమయం తేదీ రికార్డు చేయాలని కౌంటింగ్‌కు సమయానికి ఒక గంట ముందు చేరిన అన్ని పోస్టల్ బ్యాలెట్‌లను కౌంటింగ్ కు అనుమతిస్తారన్నారు. జిల్లా స్థాయి లో కలెక్టరెట్ ఏఓ, మండల స్థాయిలో తహసీల్దార్ లు నోడల్ ఆఫీసర్ గా ఉంటారని, మొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫి చేయలని, పోటీ చేసే అభ్యర్థులు కూడా ఈ ప్రక్రియ ను పరిశీలించవచ్చున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు.

పోలింగ్ జరిగే ప్రాంతాల లో ఫోటో ఓటర్ స్లిప్ పంపిణీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఈ నెల 6 న పోలింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే మండలాల్లో అభ్యర్థులతో ఎన్నికల వ్యయానికి సంబంధించిన అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమలో అభ్యర్థులు, మండల స్థాయి అధికారులు అభ్యర్థులు పాల్గొనాలన్నారు.

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలట్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ వివరించారు. ఎంపిడిఓ లు, తహసిలదార్లు, ఎన్నికల అధికారి రోజు విధులు గురించి ఎన్నికల కార్యక్రమ సన్నద్ధం గురించి వివరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నిక, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా.. నిర్వహించాల్సిన ముఖ్య విధులు, వీటికోసం సవివరమైన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి అత్యవసరమన్నారు. సమయానుగుణంగా నిర్వహించాల్సిన ప్రణాళికను డైరీలో వ్రాసుకొని ప్రతి అంశం సకాలంలో పూర్తి చేస్తూ, ప్రతి విషయానికి సంబంధించి చేసిన పురోగతిపై రిమార్కులు వ్రాసుకోవాలన్నారు. దీనితో పాటుగా ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధారిటీ లేదా డిప్యూటీ జిల్లా ఎన్నికల అధారిటీ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): గద్వాల జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షురాలు డికె స్నిగ్ధారెడ్డి, సెక్రటరీ నర్సింహ్మ, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్తాయి ఎంపిక పోటీలో గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.కే. జయకృష్ణ ఎంపిక అయినట్లు హెచ్‌ఎం వెంకటనర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్ తెలిపారు. ఈ నెల 5 నుండి మహబూబ్ నగర్ లో జరిగే 51 వ రాష్ట్ర స్తాయి పోటీల్లో క్రీడాకారుడు ఎం.కే జయకృష్ణ గద్వాల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపిక అయిన క్రీడాకారుని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఏకగ్రీవ పంచాయతీలు ఇవే..



జాంపల్లి సర్పంచ్ గా చింతరేవుల శారదమ్మ



ర్యాలంపాడు సర్పంచ్ గా పచ్చర్ల వెంకట్రామిరెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్3 (నమస్తే ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గద్వాల నియోజక వర్గంలోని గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాలో ఈనెల 11న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అందుకుగాను గద్వాల మండలంలో 28, ధరూర్ 28, కేటిదొడ్డి 23, గట్టు మండలంలో 27 గ్రామాలకు గాను గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. గద్వాల నియోజకవర్గంలో మొత్తం 106 గ్రామ పంచాయతీలకుగాను 106 సర్పంచ్ లు, 974 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖల ప్రక్రియ కొనసాగింది. ఇందులో భాగంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. మొత్తం 106 గ్రామాలకు గాను 15 గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి.

**గద్వాల మండలంలో**

కుర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా కుర్వ సరస్వతీ, రాణి(ఈడిగోనిపల్లి), బోయ రాముడు (ముల్కలపల్లి), ధరూర్ మండలంలో వెంకట్రామిరెడ్డి (ర్యాలంపాడు), చింతరేవుల శారదమ్మ(జాంపల్లి) – సావిత్రమ్మ (ద్యాగదొడ్డి), బూపనీ సవారన్న(చిన్నపాడు) కేటిదొడ్డి మండలంలో పెద్దజయన్న(రంగాపురం), రాజశేఖర్(చింతలకుంట), గట్టు మండలం బుడుకుల గోవిందమ్మ ( తుమ్మలపల్లి), గౌళ్ల లక్ష్మీ(తారాపురం), పార్వతమ్మ(ముచ్చోనిపల్లి), బాలకృష్ణనాయుడు (అరగిద్ద) శకుంతల (లింగాపురం), కుర్వ ఆంజనేయులు (పెంచికలపాడు) సర్పంచ్ లు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలన గ్రామాలల్లో సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఈనెల 11న ఎన్నికలు జరునున్నాయి.

## నందిన్నె పాఠశాలలో తాగు నీటి కోసం ఎగబడుతున్న విద్యార్థులు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం) ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామనీ, ప్రైవేటుకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు ప్రగల్బాలు పలకడం తప్ప.. క్షేత్ర స్థాయిలో అమలుకాలేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. విద్యార్థులకు కనీసం తాగు నీటి కష్టాలు తీరలేదం లేదు. కేటిదొడ్డి మండలం నందిన్నె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగేందుకు మంచినీటి సౌకర్యం లేదు. మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు నీటి కోసం విద్యార్థులు ఎగబడే పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ప్లేట్లు, చేతులు కడుక్కునే నీళ్లనే తాగుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందనంతా ఎత్తులో వాటర్ కనెక్షన్లు ఉండటంతో ప్లేట్లు కడుక్కునేందుకు విద్యార్థులు ఎగబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.

## దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి వి.రజని




కొత్తకోట, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని భవితా సెంటర్లో దివ్యాంగులకు సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత, డాక్టర్ హాస్య కౌన్సెలింగ్ మరియు ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి రజని మాట్లాడుతూ... దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, జిల్లా ఐ.ఈ కోఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి,అపర్ణ, ఖాజా, కలీం,ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



అమడబాకుల గ్రామంలో కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం తథ్యం: ఎమ్మెల్యే జిఎంఆర్

### కొత్తకోట మండలంలో కాంగ్రెస్ లో చేరిన టిఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, డిసెంబర్ 3(నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటం తథ్యం అని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.. బుధవారం కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు జయన్న, శ్రీరామ్, తిరుపతయ్య, బిసన్న, నరసింహ, కృష్ణయ్య, మునేష్, నాగరాజు, శ్రీనివాసులు, రాము, నాగరాజు , పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే జిఎంఆర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించటానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేస్తూ అభివృద్ధి, సంక్షేమం ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. అమడబాకుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గౌనికాడి పద్మమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతనివ్వాలి

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం. సుగుణారెడ్డిలు పాల్గొని ప్రసం గించారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులకు చేయుతనిచ్చే విదంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. భవిత పాఠశాలలో వారంలో రెండు సార్లు దివ్యాంగులకు ఫిజియోథెరఫీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి, సీతయ్య, నర్సింహ్మాగౌడ్, స్పెషల్ టీచర్ లక్ష్మీ లు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్ పర్సన్ బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ , జడ్జ ఈ. సుచరిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించారు. 1992 నుండి ప్రతి సంవత్సరము డిసెంబరు మూడవ తారీఖు నాడు ఐక్యరాజ్యసమితి రూపొందించిన ఈ ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించటం జరుగుతున్నదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ , జడ్జ ఈ సుచరిత మాట్లాడుతూ మీ శరీర లోపాల గురించి ఆలోచించవద్దు ఏదైతే మనము చేయగలమో దానిమీదనే శ్రద్ధ, శక్తిని ఉపయోగించి గొప్ప వారీగా మారవచ్చని, దివ్యాంగులకు సరియైన శిక్షణ ఉంటే గొప్ప స్థాయికి చేరుకోవఛాన్నారు. ప్రభుత్వము నుండి ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అలాగే న్యాయ పరంగా మా న్యాయస్థానాలు మీకు ఎప్పుడు అండగా ఉంటుదన్నారు. దివ్యాంగులతో పాటు వచ్చిన తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ ఈ. సుచరిత తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ కుమారి జి శశి, ఎంఈఓ హెడ్మాస్టర్ శంకర్ రెడ్డి, మానసిక డాక్టర్ లిఖిత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, భరోసా సెంటర్ దయామణి, (అడ్వకేట్) ఎస్ రాము లు హెడ్మాస్టర్, వి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు నమ్మొద్దు



డిజిటల్ అరెస్ట్ పై అవగహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ

### ‘ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” అవగాహన కార్యక్రమం

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03(నమస్తే ఉదయం): వరంగల్ సీపీ ఆదేశాల మేరకు జనగాం సీఐ సత్యనారాయణ రెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలో ఏబీవీ జూనియర్ కాలేజ్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దని అధికారులు విద్యార్థులను హెచ్చరించారు. “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం భాగంగా, జనగాం సీఐ సత్యనారాయణ రెడ్డి , ఎస్సై చెన్నకేశవులు పోలీసు సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలు, వాటి నివారణపై వివరంగా అవగాహన కల్పించారు.

**అధికారుల సూచనలు:**

మీ వ్యక్తిగత సమాచారాన్ని ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దన్నారు.

అపరిచిత లింకులు, ఫైల్ అటాచ్‌మెంట్లను క్లిక్ చేయకండి, తెరవకండి చెప్పారు.

“డిజిటల్ అరెస్ట్” పేరుతో వచ్చే బెదిరింపులను అసలు నమ్మవద్దన్నారు.

డబ్బు బదిలీ చేయమని, నగదు తీసుకురమ్మని చెప్పే ఎలాంటి అభ్యర్థనలను పట్టించుకోకండి.

మీరు ఏదైనా సైబర్ మోసానికి గురయ్యారని, అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను లేదా సంబంధిత అధికారులను తప్పనిసరిగా సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

## టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ



జర్నలిస్టుల సమస్యలపై సమాచార శాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న టిఓడబ్ల్యూజే నాయకులు



మహా ధర్నాలో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**ఏళ్ల తరబడి ఎదురు చూసినా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టులు..**
**ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి:**
**జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,సలీమ్,సత్యనారాయణ,**
**అప్పరెడ్డిగూడెం భీమయ్య డిమాండ్**

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): ప్రభుత్వాలు మారినా..పాలకులు మారినా..జర్నలిస్టుల సమస్యలు మాత్రం తీరడం లేదని,పరిష్కారంలో పాలకుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. జర్నలిస్టులుగా చేస్తూ ఏళ్ల తరబడి కనీసం ఉండటానికి ఇళ్లు కూడా లేని దీనావస్థలో జర్నలిస్టులు కొట్టుమిట్టాడుతున్నారని వివరించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా విజయవంతం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు ఈ ధర్నాకు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి వచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా,జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ,అప్ప రెడ్డిగూడెం భీమయ్య తదితరుల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీ నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ప్రతినిధులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ, అప్పరెడ్డిగూడెం భీమయ్యలు మాట్లాడుతూ...కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు.నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న, మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



3) చలో హైదరాబాద్ ధర్నాలో పాల్గొన్న రాజేంద్రనగర్ జర్నలిస్టులు

### హోరెత్తిన జర్నలిస్టుల మహాధర్నా...

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన మహాధర్నాలో జర్నలిస్టులు నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు.జిల్లాతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.



నార్మ్ ప్రజా సంబంధాల అధికారి గుత్తికొండ అనీజ తో రాజేంద్రనగర్ జర్నలిస్టులు

# ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ఆయా రంగాల ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## నార్మ్ ప్రజా సంబంధాల అధికారిణి గుత్తికొండ అనీజ

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ రంగ సంస్థల కార్యకలాపాలను ఆయా రంగాల ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ ప్రజా సంబంధాల అధికారిణి గుత్తికొండ అనీజ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు వివిధ సంస్థలలో జరిగే కార్యక్రమాలను సమాజానికి చేరవేయడంలో చురుకుగా పనిచేస్తున్నారన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

రాజేంద్రనగర్, డిసెంబర్ 3(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పర్ పల్లి ఫీడర్ పరిధిలో గురువారం వివిధ మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, ఎర్రబోడ, ప్రకాష్ నగర్, సాయి భవాని కాలనీ, నలందనగర్, ఉప్పర్ పల్లి చైతన్య విల్లాస్ కాలనీ, బాసిత్ బాబా లీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు చింతల్ మెట్, భాషిప్ బాబా, అక్బర్, డైరీ ఫారం, ఎంఎం పహడి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# నేడు కాటేదాన్ కు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిల రాక



మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

బుద్వేల్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం): కాటేదాన్ పారిశ్రామికవాడలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డిలు కాటేదాన్ కు రానున్నట్లు బీ ఆర్ ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కాటేదాన్ లోని స్వప్న థియేటర్ (ఏషియన్ మూవీస్)ఎదురుగా ఉన్న హనుమాన్ టెంపుల్ దగ్గరకు ప్రతీ బస్తీ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం

మేడ్చల్ జిల్లా వేరు ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 03 ( నమస్తే ఉదయం): బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి రథోత్సవ నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మొదటగా రథ హోమం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవం పై ఉత్సవ విగ్రహాల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చుర్ కుటుంబ సభ్యులు కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం అర్చకులు సిబ్బంది విజయ సారథి రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, వెంకటరెడ్డి ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ రామచందర్, రవి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నిమ్మ సుమతి, శారద తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు.

# మచ్చ బొల్లారం డివిజన్‌లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం: రాజశేఖర్ రెడ్డి



పూజ చేసిన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 3 ( అల్వాల్ సర్కిల్ ): మచ్చ బొల్లారం డివిజన్లో మౌనిక సదుపాయాలను మెరుగుపరుస్తారని మల్కాజిగిరి మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మచ్చ బొల్లారం డివిజన్లో 33 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తానని అన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తన దృష్టికి తేవాలని కాలనీవాసులకు సూచించారు. నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం వెంటనే చూపిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్లోని హనుమాన్ టేకిడి శ్రీ సాయి నగర్ కాలనీ లో ఎన్నో రోజులుగా అభివృద్ధికి నోచుకోని డ్రైనేజీ వ్యవస్థ ఎట్టకేలకు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి సాంబ య్య, డోలి రమేష్, పవన్, నర్ల సురేష్, రాజు, శోభన్, సులోచన, స్వరూప, కాలనీ వాసులు శ్రీనివాస్, గణేష్, శ్రీనివాస్, రమ, మాధవి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొల్లారంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం

పటాన్ చెరు, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం): చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీ నగర్, బస్టాండు ప్రాంతం, జ్యోతి థియేటర్, మల్లన్న బస్తీ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడిఇ మాధవ రావు,ఎఇ రామకృష్ణా రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే వ్యవసాయ విధానాలు రావాలి

## డాక్టర్ ఎస్ మహేంద్ర దేవ్

రాజేంద్రనగర్, డిసెంబరు 3 (నమస్తే ఉదయం) : 2047 నాటికి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి భారత్ ను వికసిత్ భారత్ గా అభివృద్ధి చేయాలనే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆశయాలను నిజం చేయడానికి వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తలు కృషి చేయాలని ప్రధానమంత్రి కార్యాలయం ఆర్థిక సలహా మండలి చైర్మన్ డాక్టర్ ఎస్ మహేంద్ర దేవ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో మూడు రోజుల పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తలతో నిర్వహించిన వ్యవసాయ ఆర్థిక శాస్త్ర పరిశోదన సంఘం 33వ వార్షిక సమావేశం బుధవారం ముగిసింది. ముగింపు సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ మహేంద్ర దేవ్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారత రైతులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వాణిజ్య సుంకాలు, మార్కెటింగ్ ఆవకాశాలు. వినియోగ విధానులో సవాళ్లు, డిజిటల్ టెక్నాలజీ తో పాటు సాంకేతికత పెంపుదల, పోషక ఆహారం, వాతావరణ మార్పుల నేపథ్యంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై దృష్టిసారించాలన్నారు. వ్యవసాయ రంగంలో మహిళల పాత్రపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్, చిన్న రైతులకు ప్రోత్సహకాలు, వారిని చైతన్యం చేయడం లాంటి విషయాలలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర పరిశోధన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.కే జోషి, సదస్సు నిర్వాహన కార్యదర్శి డాక్టర్ రంజిత్ సింగ్ నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ తదితరులతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన 300 మంది వ్యవసాయ ఆర్థిక యువ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ మహేంద్ర దేవ్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733